# రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ

### ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి

అశ్వారావుపేట, అక్టోబర్ 27: 'రైతుబంధు' నగదు చెల్లింపును నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిందని, కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకమని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాశ్‌రావు ఆరోపించారు. శుక్రవారం అశ్వారావుపేటలో వారు విలేకరులతో మాట్లాడారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ, రైతు భీమా తదితర పథకాలను నిలిపివేయాలని కుట్ర చేస్తున్నదని అన్నారు. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఏ ప్రభుత్వంలో చేయలేని అభివృద్ధిని సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే మెచ్చా చేసి చూపించారని వివరించారు. సమైక్య రాష్ట్రంలో నిరాధరణకు గురైన తెలంగాణ ప్రజలు స్వరాష్ట్రంలోని సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆత్మ గౌరవాన్నిచ్చిందని చెప్పారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతమైన పాలనను అందిస్తూ సీఎం కేసీఆర్ స్ఫూర్తిదాయకులుగా నిలిచారని


మాట్లాడుతున్న ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి

అన్నారు. అభివృద్ధికి తోడ్పాటునిచ్చే బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి రూ.వందల కోట్లు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందని పేర్కొన్నారు. సమావేశంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నారం రాజశేఖర్, టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ బిర్రం వెంకటేశ్వరరావు, నాయకులు మందపాటి రాజమోహన్‌రెడ్డి, కాసాని చంద్రమోహన్, జుజ్జూరి వెంకన్నబాబు, సత్యవరపు సంపూర్ణ, చిన్నంశెట్టి వెంకట నర్సింహాం, తాడేపల్లి రవి, మోటూరి మోహన్, కోసూరి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో దీక్షాపరుల పూజలు


అయ్యప్ప ఆలయం వద్ద దీక్షాపరుడు

దమ్మపేట, అక్టోబర్ 27: దమ్మపేట అయ్యప్ప ఆలయం, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో మాలధారులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరు మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంతో పాటు ఇతర ఆలయాల్లో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పూజలు నిర్వహిస్తుండటంతో ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మండలంలో సుమారు వెయ్యి మంది మాలధారణ చేసి పూజల్లో పాల్గొంటున్నారు.

## ములకలపల్లి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా బిక్కుమళ్ల


బిక్కుమళ్ల సుధాకర్‌తో బీఆర్ఎస్ నాయకులు

ములకలపల్లి, అక్టోబర్ 27: ములకలపల్లి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా బిక్కుమళ్ల సుధాకర్‌ను శుక్రవారం బీఆర్ఎస్ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బిక్కుమళ్లకు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. అనంతరం బిక్కుమళ్ల మాట్లాడుతూ గ్రామశాఖ అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని, పార్టీ బలోపేతానికి, రానున్న ఎన్నికల్లో అభ్యర్థి విజయానికి తనవంతు కృషిచేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శెనగపాటి సీతారాములు, పుష్పాల చందర్‌రావు, బండి కొమరయ్య, కొండవీటి రాజారావు, గోలి రమణ, గంట్రు కిట్టుయాదవ్, పుష్పాల సాయి, కొట్టే శేషు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరగాలి




అన్నపురెడ్డిపల్లి: వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో శిరీష, చంద్రుగొండ: గర్భిణులతో మాట్లాడుతున్న శిరీష

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 27: ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరిగేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని డీఎంహెచ్‌వో శిరీష సూచించారు. శుక్రవారం మండలంలోని ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాలను ఆమె సందర్శించారు. గర్భిణులకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. మండలంలో అందిస్తున్న వైద్య సేవల వివరాలు వైద్యాధికారి ప్రియాంకను అడిగి తెలుసుకొన్నారు. వైరల్ జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని, వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**చంద్రుగొండలో..**

చంద్రుగొండ, అక్టోబర్ 27: స్థానిక ప్రభుత్వాసుపత్రిని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి శిరీష శుక్రవారం సందర్శించారు. రికార్డులు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కాన్పు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలన్నారు. కాన్పు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే శిక్షణ పొందిన వైద్యులు, సిబ్బంది ఉంటారని, తల్లి, బిడ్డ క్షేమంగా ఉండాలంటే ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరగాలన్నారు. జ్వరం వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నారు. ఆమె వెంట మెడికల్ ఆఫీషర్ కనకం తనూజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం


ఆర్థికసాయం అందజేస్తున్న క్లబ్ సభ్యులు

ములకలపల్లి, అక్టోబర్ 27: మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన విద్యార్థిని ఉష చదువుకు అవసరమైన సెమిస్టర్ ఫీజు నిమిత్తం రూ.5వేలు లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డెన్ స్పాన్సర్స్ అధ్యక్షుడు చిపురి బ్రహ్మచారి ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. ఢిల్లీ పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. సెమిస్టర్ ఫీజు, హాస్టల్ మెస్ బిల్లు చెల్లించే పరిస్థితి లేకపోవడంతో తమను ఆశ్రయించడంతో ఈ సహాయం అందించామన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ రాజమోహన్, ఉపాధ్యాయుడు కట్టా నవీన్, ఆరుద్ర సత్యనారాయణ, చాట్ల శ్రీనివాసరావు, పుట్టా నాగేశ్వరరావు, ఆరెం ప్రశాంత్ పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తే చర్యలు


బెల్టు షాపులో తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 27: ప్రభుత్వ అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలో పలు గ్రామాల్లో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి, 131 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మద్యం అక్రమంగా అమ్మడం చట్టరీత్యానేరమని, మద్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఫ్రైడే డ్రై డే


గాబుల్లోని నీటిని తొలగిస్తున్న పంచాయతీ, వైద్య సిబ్బంది

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 27: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే నిర్వహించారు. ఆరోగ్య కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికెళ్లి మురుగునీరు గుంతలను, నిల్వనీటిలను తొలగించారు. దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు మోతీలాల్, నాగేశ్వరరావు, రాంబాబు, శ్రీను, ఆలివేలు, ఎఎన్ఎంలు, ఆశలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రివేణి విద్యార్థినికి 'నృత్యకల్కి'


చిన్నారిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 27 : కొత్తగూడెం పట్టణంలోని త్రివేణి స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఏ. డింప్ సాయిశ్రీ ఈ నెల 21వ తేదీన కాకినాడలో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో అత్యంత ప్రతిభ కనబర్చింది. రాగ రాస తరంగిణి ఆధ్వర్యంలో జూనియర్ విభాగంలో పాల్గొని 'నృత్యకల్కి' బిరుదుతోపాటు ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థినిని పాఠశాలలో డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్రచౌదరి, జగదీశ్, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్, వైవీ సురేశ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య అభినందించారు.

# కొనసాగుతున్న సీఎం బ్రేక్‌ఫాస్ట్

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 27 : మండలంలోని శ్రీనగర్ కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం కొనసాగుతున్నది. శుక్రవారం విద్యార్థులకు ఉప్మా, చట్నీ అల్పాహారంగా అందించారు. హెచ్‌ఎం మేకల జ్యోతిరాణి ఆధ్వర్యంలో చిన్నారులకు ప్రతిరోజు ఓ వెరైటీ బ్రేక్‌ఫాస్ట్‌ను అందిస్తున్నారు. హెచ్‌ఎం దగ్గరుండి పిల్లలకు వడ్డించి వారు మంచిగా తినేలా చూస్తున్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషా, టీచర్ శౌరీ ఇన్నయ్య, సీఆర్పీ రమేశ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అల్పాహారం వడ్డిస్తున్న హెచ్‌ఎం జ్యోతిరాణి

## బహుళ అంతస్తులను అడ్డుకోవాలి

చుంచుపల్లి, అక్టోబర్ 27 : మండలంలోని విద్యానగర్‌కాలనీ పంచాయతీలో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణాలను అడ్డుకోవాలని లంబాడీ హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) జిల్లా అధ్యక్షుడు రమేశ్‌నాయక్ కోరారు. శుక్రవారం విద్యానగర్‌కాలనీ ఈవో బొంతు బాబూరావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మంగీలాల్‌నాయక్, బదావత్ తులసీరాంనాయక్, రవి, పరశురాంనాయక్ పాల్గొన్నారు.


ఈవో రాంబాబుకు వినతిపత్రం అందజేస్తున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

## నేడు వాల్మీకి జయంతి

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 27: పట్టణంలోని తూర్పుబజార్‌లోని శ్రీవాల్మీకి బోయ ఆలయం వద్ద వాల్మీకి జయంతిని శనివారం నిర్వహించనునున్నట్లు సంఘం బాధ్యులు నల్లబోతుల శ్రీనివాసరావు, ముసికి వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో వాల్మీకి బోయలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో అన్నసమారాధన

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 27: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, అలంకరణలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.